


సెకండరీ గ్రేడు మేష్టారు సుబ్బారావుకి పాఠం తీరుబడి లేదు.

అతనికి కాలం చాలా ఇరుకుగా వుంది. ఇరుకుగా ఇటూ అటూ గోడలతో కట్టిన బోనులాగా 'కారిడర్'లాగా వుంది.

అతని వెడల్పాటి ఆశయాలు సరదాగా ఇటూ అటూ పచార్లు చేయడానికి వీలు లేకుండా వుంది.

ఇరవై నాలుగేళ్ళ సుబ్బారావు ముంగురుల మీద నుంచి కలలు జారుతుంటాయి, కృష్ణశాస్త్రి చెప్పినట్లు. కృష్ణశాస్త్రిగారు అతన్ని గురించి చెప్పలేదనుకోండి. అయితే సుబ్బా వెళతాడా! అక్కడ నూతి గట్టు మీద తువ్వాలు కట్టుకుని చేదమీద చేద తోడుకుని నీళ్ళు పోసుకుంటూంటే నీటి బిందువులు ముత్యాల్లా ఎర్రని ఒంటిమీదనుంచి జారతాయి. ఉదయసూర్యుడి చిరువెచ్చని కాంతిలో మెరుస్తాయి. రోజూ పాలు పోసే గొల్లపిల్ల మాత్రం రెప్ప వాల్చకుండా ఆశగా తన ఒంటికేసి చూస్తుందని సుబ్బారావుకి తెలియకపోలేదు. కాని పుత్తి గొల్లపిల్లలు మాసిన బట్టలతో, ఆకలితో అందంగా లేని గొల్లపిల్లలు తనకథలో నాయికలుగా వుండడానికి అంగీకరించలేదు సుబ్బారావు.

జబ్బలలోని పిక్కలలోని కండల యొక్క స్పర్శ—ఏదో గర్వాన్నీ హాయినీ కలిగిస్తుంది. ఇంత భౌతికంగా వాస్తవంగా ప్రత్యక్షమవుతున్న ఆ బలాన్ని యౌవనాన్ని చూసుకుని మురిసిపోకుండా ఉండలేకపోతున్నాడు సుబ్బారావు.

అలాగ గర్వపడనివాడు వట్టి ఆధ్యాత్మికవాది. సుబ్బారావుకి ఆధ్యాత్మికవాదులంటే అంత నమ్మకం లేదు.




హాలీవుడ్ రోనాల్డ్ కోల్మన్‌లాగ, సింహ కిశోరంలాగ బలిష్ఠంగా పసందుగా వున్న దేహాలు కలవాళ్లని – ఒకళ్లని చూపెడుదూ!

ఊహుఁ—పది మైళ్ళ రేడియస్‌లో

అయితే ఇటువంటి గాత్రం కలిగివున్న వాడికి ఉండవల్సిన ప్రాస్పెక్ట్స్ ఏవిటి!

ఇలాగ ఒక గంట అయినా ఆలోచిస్తూ, నూతిలో సగం నీరు పోసేసుకుంటూ వున్న

వొచ్చి వొళ్లు తుడుచుకుని తను అద్దెకున్న తన వాటాలోకి వెళ్లాడు. వాటాలో మొదట వంటగదిలోంచి రెండవగదీ, ఆఖరు

# ★ సుందరి - సుబ్బారావు... ★

రావుకి ఏమీ అభ్యంతరం లేదు.

మొదటిదైన వంటగది దాటుతూంటే వాళ్ళమ్మ 'ఒరేసుబ్బా! మెంతులూ ఆవాలూ అయిపోయాయిరా. స్కూల్ నుంచి వొచ్చేటప్పుడు పట్టుకురా నాయనా" అంటుంది.

'ఓ. అలాగే' అంటూ రెండవగదిలోకి వెళతాడు. అక్కడ చెల్లెలు ఓమూలకూర్చుని బుద్ధిమంతురాలిగా సాంఘిక శాస్త్రం చదువుతూంటుంది.

సుబ్బారావు నవ్వుతాడు. ఎందుకంటే ఆ పుస్తకం పేజీలమధ్య సినీమాపాటలపుస్తకంకూడా ఉంటుందిగా. అయితే సుబ్బారావు తెలీనట్టుగా ఉంటాడు. డిప్లమసీ అంటారే, అదికూడా సుబ్బారావుకి తెలియకపోలేదు.

ఆ గదిలో ఓబల్లవుంది. ఆ బల్లముందు ఓకుర్చీవుంది. ఆ కుర్చీలో కూర్చుంటాడు సుబ్బారావు. బల్లమీద ఒక అద్దం గోడకి జాపెట్టిఉంటుంది. అద్దంఅంటే అంతా కాదు; అసలు అద్దంలో మూడూ బై అయిదవవంతు. ఆ మధ్య అద్దం కిందపడినప్పుడు తక్కిన రెండూ బై అయిదవవంతు అసలు నుంచి బలద్వియోగం పొంది విడిపోయింది.

ఈ అద్దంలో చూసుకుంటూ సుబ్బారావు ఫుల్లీ ఒకగంట ఆలోచించుకుంటాడు. అద్దంలో అతని మొహం—మూడూ బై అయిదవవంతుమొహం—కనపడుతుంది. ఆ పరిమాణంలో తనకళ్ళూ, జుట్టూ, ముక్కూ, పెదాలూ, పెదాలమీద అందమైన సన్నని చిన్నని మీసకట్టూ చూసుకుంటాడు. అలాగ చూసుకుంటూ ఆలోచించుకుంటాడు.

ఏమనీ—?

అదిగో, అక్కడే అతని ఆలోచన తారాజువ్వలా దూసుకుపోతుంది. విచిత్రమైన గ్రహాల్ని తాకుతుంది. నక్షత్రాల్ని 'హలో' అని పలకరిస్తుంది. ఇంకా పైపైన ఏవో విచిత్ర స్వప్నగోళాలు ఉన్నాయో అని గాలిస్తూ, పర్యవేక్షిస్తూ వెళ్ళిపోతుంది పైపైకి.

తనకున్న పెర్సనాలిటీకి ఒకయూరోపియన్ కంపెనీ యజమాని కనీసం వెయ్యి రూపాయల జీతంమీద మంచి ఉద్యోగం ఒకటి ఎందు కివ్వకూడదూ! ఏం, ఎందుకు యివ్వకూడదూ. అసలు మొదట రాక్ ఫెల్లర్ ఎవడు? ఫోర్డు ఎవడు?

బొంబాయిలోనూ మద్రాసులోనూ, యిళ్ళకన్న స్టుడియోలు ఎక్కువై పోయాయిట. అందులోనూ కొత్త మొహాలకోసం ప్రొడ్యూసర్లూ, డైరెక్టర్లూ ఒకటేగోల పెడుతున్నారట. మరి తనకున్న కట్టూ గెయిటూతో (Cut and gait)—చటుక్కున ఓఛాన్సుతగిలి హీరో అయిపోతే—?

అసలు అంతదూరంవరకూ ఎందుకూ. మిల్లు ఓనర్ ప్రకాశరావు కూతురు—తనుస్కూలు నుంచి వస్తుంటే కారు వయ్యారంగా డ్రైవ్ చేసుకుంటూ ఎదురువస్తుందికదా. చలాకీగా అందంగా ఫ్యాషన్ గా ఉంటుంది. ఎర్రని పెదవులమీదకి రాబోయే నవ్వు దారి తప్పి అలాబుగ్గలమీదకి వెళ్ళిపోయి సరాసరి కళ్ళల్లోకివెళ్ళి కూర్చుంటుంది. బలే అందంగా ఉంటుంది సుమిత్ర! ఒకరోజున కార్లో వెళుతూవెళుతూ తన్నిచూసి, నిదానంగా యింకోమారుచూసి, స్టన్ అయి, ఉక్కిరిబిక్కిరై 'ఓహో ఎవరీసుందరవాడు ఇతనికి నా హృదయం యిచ్చేశాను. ఇతనే నా మొగుడు. ఈ నిశ్చయమూ, నిర్ణయమూ మారదు' అని గట్టిగా అనేసుకుంటే—ఏమో ఎవరికి తెలుసూ!

ఇలాంటివన్నీ ఆలోచించుకుంటాడు. అందుకే అతనికి బొత్తిగా తీరిక ఉండదు.

ఒకటి: పరికిణీలు చిరిగిపోయాయి. కుట్టించరా అన్నయ్యా.

రెండు: రెండు వోణీలుకూడా కొనేం-మరచిపోకు.

మూడు: అన్నట్టు పాలవాడు సొమ్ముకోసం నిలతీస్తున్నాడురా అబ్బాయి. వాడికి చాలా అవసరంట!

నాలుగు: ఏమండోయ్ సుబ్బారావుగారూ. మీరు అలాగ సంగీతం పాడేస్తూంటే మా పిల్లలు చదువుకోవాలా అక్కర్లేదా - స్వంత యిల్లు అనుకున్నారేంటి.

అయిదు: ఒరేయ్ సుబ్బారావు. అక్కడక్కడ అడిగావే. పాపం. అయిదు రూపాయలు కొదుకదా, అర్థరూపాయి కూడా లేదురా. నీతోడు.

ఆరు: సైకిల్ కి లైటు లేదేం. నీ పేరు? పని? ఊరు? రేపు పదింటికి కోర్టుకి రా.

ఏడు: ఏయ్ హారన్ వాయిస్తూంటే తప్పుకోవాలని తెలియదూ. నడుస్తూనే నిద్రపోతున్నావా.

ఎనిమిది: చిరంజీవి సుబ్బారావుకి: ఈ నెల జీతాలు మాకు అందలేదు. మీ అత్తయ్యకి వారం రోజులునుంచి జ్వరం. ఒక్క యిరవై రూపాయలుంటే అర్జంటుగా పంపించవల్సింది. జరూరు.

తొమ్మిది: ఈ షర్టింగు గజం అయిదు రూపాయలు. ఏం అలా చూస్తావేం. బట్టలన్నీ తీయించి కుప్ప వేయించావ్. కొనే మొహమో కాదో తెలుస్తూనే ఉంది.

పది: ఏమోయ్ సుబ్బారావ్. స్కూలు వదలగానే ఒకసారి యింటికి రా. రేపు మా యింట్లో సత్యనారాయణవ్రతం చేసుకుంటున్నాం. కొంచెం మార్కెటింగ్ చేసి పెడుదువు గాని. నీకు సరుకునాణెం తెలిసినట్టు యింకెవరికీ తెలియదంటుంది మా ఆవిడ - ఇది కుర్చీలో కూర్చున్న హెడ్మాష్టర్ అబిధగల ఒక స్థూలకాయం తాలూకు ఆస్యవివరంనుంచి వచ్చిన ఆజ్ఞ!

ఇలాంటివి గొప్పలు, ముళ్ళు, డొంకలు, రాళ్ళు, గాజుపెంకులు, గోతులు, తేలు కాట్లు, మండ్రగబ్బలు అడుగడుగునా మలుపుమలుపునా తగులుతూన్నా సుబ్బారావు నిస్పృహ చెందలేదు.

ఎప్పుడేనా ఖిన్నుడౌతాడు. గుండె బరువెక్కి ఓ నిముషం చీకట్లనీ శ్మశానాల్నీ తలచుకుంటాడు. కాని అంతా ఓ నిముషం మాత్రమే. మరు నిముషంలో ఆప్టిమిస్టు సుబ్బారావు-ఉత్సాహవంతుడు సుబ్బారావు హుషారుగా ఆలోచించుకుంటాడు.

దెబ్బమీద దెబ్బ తగిలినకొద్దీ ఆలోచన మరీ మధురంగా రమ్యంగా అలంకరించుకుని వస్తుంది.

ఆశ గబుక్కున చావదు.

అందులో యౌవనంలో కగ్గను కూడా కగ్గదు.

ప్రాణికి ఎలాగో అలాగ బతకడానికి ప్రయత్నిస్తుంది. బతకడానికి అవసరమైన ఆనందంకోసం వెదుకుతుంది. ఆశ అనే చేయిని ఊతగా తీసుకుంటుంది.

ఆశ ఆలోచనల్ని రేపుతుంది. కలల్ని జల్లుతుంది.

అందుకే సుబ్బారావుకి ఆలోచించడానికి యీ కాలం సరిపోవడం లేదు. ఆలోచించిన కొలదీ అతనికి రెట్టింపు బలం వస్తుంది. ఆనం

### ఓట్లు హడావుడిలో

ఒకామె: ఏమండీ, మా అమ్మ నన్ను పంపించింది, ఓటేసి రమ్మని మా అమ్మ. బదులు.

ఆయన: అయితే నీ భర్త పేరేమిటంటే, మీ నాన్న పేరు చెప్పాలి.

జి. యల్. యస్. శాస్త్రి

దం కలుగుతుంది.

ఈ ఆనందం మిథ్యా నిజమా?

వేదాంతం అంటే యిష్టంలేదు సుబ్బారావుకి.

అనుభవించినంతసేపూ యిది నిజమే.

తాగి మైకంలో ఉన్నంతసేపూ అదీ ఒక ఆనందమే!

అందుకే ఆలోచనల మద్యాన్ని, మైరేయాన్ని, కల్లుని, బ్రాందీని, వైన్‌ని, విస్కీని అన్ని రకాలనీ అవిచ్ఛిన్నంగా తాగేస్తున్న సుబ్బారావుకి—

ఆ రోజు సాయంత్రం కల నిజమయ్యేటంత అపాయం జరిగింది.

పిల్లలకి పైస్పాఠం చెప్పి లాంగ్ బెల్ కొట్టగానే స్కూల్ దుమ్ముని దులిపేసుకుంటూ గబగబా వస్తూన్న సుబ్బారావుని కారు ఢీకొట్టింది—కొంచెం జాగ్రత్తగానే. ఆ కారుకింక వేరేమార్గంలేదు. ఎందుకంటే సుబ్బారావుని ఆ మాత్రం ఢీకొట్టకపోతే—ఎదురుగా వచ్చే పొగరుమోతులారీ కారుని పచ్చడిచేసిఉండును.

కనురెప్పపాటులో సుబ్బారావు నేలమీద సాష్టాంగపడి ఓ అరగజం దూరం జర్రుమని జారాడు.

దుమ్ములోంచి — నొసటిమీద ఎర్రని నేత్రాన్నీ, కాళ్ళకీ చేతులకీ అరుణకంకణాల్నీ, దేహానికి బూడిదనీ ధరించిన అపరశివుణ్ణి రోడ్డుమీదపోయే యిద్దరు ప్రమథులు లేవనెత్తారు.

'ఎక్స్‌క్యూజ్ మీ' — సన్నని వీణాస్వరం.

కళ్ళమీద ఉన్న కంకరదుమ్ముపల్చని పొరలోంచి సుమిత్ర అస్పష్టరూపం.

'వెరీ వెరీ సారీ' అదే, ఆవీణాస్వరమే.

'............'

'కారులో ఎక్కండీ ప్లీజ్'


కారు ఓ అందమైన భవనం ముందు ఆగింది. సుమిత్ర అతన్ని చెయ్యిపట్టుకుని మెల్లగా లోపలికి నడిపించింది.

అసలే షాక్ తగిలిన సుబ్బారావుకి సుమిత్ర సన్నిహితరూపమూ, స్పర్శా మరో షాక్‌లా తగిలాయి. ఇది నిజమా! లేకపోతే తను చచ్చిపోయి స్వర్గానికి వెళ్ళగా, తనకి సుమిత్ర అంటే యిష్టమని తెలిసిన ఊర్వశో తిలోత్తమో కామరూపులు కాబట్టి సుమిత్ర రూపంలో వచ్చారా?

అయొడిన్ చురుక్కుమనేటప్పటికి అతనికి తెలివి వచ్చింది. కళ్ళు తెరచి కలయ చూశాడు. సుమిత్ర, సుమిత్రతల్లి తండ్రీ, గుమాస్తాలూ నౌకర్లూ వగైరా వగైరాలు.

'ఎలావుంది మీకు' అంది సుమిత్ర.

జుట్టుని వొంటినీ అంటుకున్న దుమ్ము దులిపేసుకొన్నాడు గబగబా సుబ్బారావు. సిగ్గుపడిపోయేడు సుబ్బారావు. తనేదో తప్పు చేసి



అతిథిలేనిది భోజనం చెయ్యడు.

చిత్రం: ఆర్. సుమిత్రా రెడ్డి.

నట్టు 'క్షమించండి' అన్నాడు సుబ్బారావు.

'ఏంపని చేస్తున్నావబ్బాయీ' అన్నాడు దశలక్షాధికారీ, మిల్ ఓనరూ అయిన తండ్రి.

'ఫలానా స్కూల్లో టీచరునండి.'

'బాగుంది నాయనా. ఏ క్లాస్ హోల్డు చేస్తున్నావు.'

'ఫసుఫారం.'

సుమిత్ర జాలిగా చూసింది. 'నాన్నా. వీరికి తీరుబడివుంటే మన గోపీకి ట్యూషన్ చెపుతారేమో' అంది.

వాళ్ళ స్తోమన్నతానికి, వాళ్ళ రమ్యస్నేమ్నుకి, వాళ్ళ వాళ్ళ సౌరమ్నుకి అన్నింటికీ వొప్పేసుకున్నాడు సుబ్బారావు సుమిత్రకేసి చూస్తూ. ఒక్క గంతులో అతనికి ఆకాశం అంత ఎత్తు ఎగిరినట్టయింది.

ఒక్క అంగలో వీధిలోకివచ్చి, అక్కడున్న కారుకి కృతజ్ఞతతో మనస్సులోనే నమస్కరించి ఒక్కడూ ఆలోచించుకుంటూ వెళ్ళిపోయాడు.

జీవితంలో ఒక అందమైన అమ్మాయినీ, ఆమె లక్ష్మీ ఒకేసారి పొందగలిగే అదృష్టం తాను కలిగి ఉన్నాడా. ఇటువంటి దైవనిర్ణయం ఏదో లేకపోతే తాను సుమిత్ర కారువల్లనే ఎందుకు దెబ్బతినాలి. ఓహో దేవుడెంత మంచివాడు. ఎంతదూరం ఆలోచిస్తాడుపాపం! బల్లమీద అద్దంలోని తన మూడూ వై అయినతనంకు ప్రతిబింబం 'అవును' అంది. ఆ ప్రతిబింబాన్ని తానెప్పుడూ నమ్మాడు. ఆ నమ్మకం వృథాపోదు.

'సుమిత్ర చూడడంలో మాట్లాడడంలో ఒక అర్ద్రిభావంలేదా! ఆమె హృదయం ధ్వనించలేదా?' అని అడిగింది ఆ ప్రతిబింబం.

తర్వాత రోజున ట్యూషన్ చెప్పడానికి వెళ్లాడు సుబ్బారావు. అతనికున్న బట్టలలో మంచివీ అందమైనవీ వేసుకుని. సుమిత్ర నవ్వుతూ ఎదురు వచ్చింది.

'నమస్కారం. నయంగా ఉందా మేషారూ' అంది.

'నయమేలెండి. అంత పెద్ద దెబ్బలేం కాదుగా' అన్నాడు తలవంచుకుని సుబ్బారావు.

'మొదట ఎంతో భయపడిపోయాను ఏదో పెద్ద ప్రమాదం జరిగి ఉంటుందని. థాంక్ గాడ్. ఏదో సత్యంగా తేలిపోయింది.'

'కారు పక్కనుంచి డాష్ యిచ్చింది. అదీకాక కారు అంతవేగంగా రావడంలేదులెండి.'

'పోనీలెండి. ఈ ఏక్సిడెంట్ వల్ల గోపీకి మంచి మేష్టారు వచ్చారు. అన్నట్టు మా గోపీ చెప్పాడు మీరు బాగా పాడతారని.'

'ఏదోలెండి—గాలిపాట' సిగ్గుపడ్డాడు సుబ్బారావు.

'ఎప్పుడో మీ పాట వినాలి. వస్తానండీ నమస్తే' అంటూ హేండ్‌బాంగ్ ఊపుకుంటూ వయ్యారంగా నడచి వెళ్ళిపోయింది సుమిత్ర.

ఆమె మాట్లాడుతూన్నంతసేపు సరిగా తల ఎత్తలేని తన లజ్జాస్వభావానికి చాలా చిరాకుపడిపోయాడు సుబ్బారావు. కానిఆమె ఎంత సరదాగా హాయిగా మాట్లాడింది! రోజూ యిలాగే తనతో మాట్లాడితే బావుండును.

'లెక్కలు చెప్తారా మేషారూ' అని గోపీ అనేటంతవరకూ అతను అన్యమనస్కుడయే ఉన్నాడు. 'గాత్రము-కాలము' అన్న గణి

# ★ సుందరి - సుబ్బారావు... ★

బోధినిలోని అధ్యాయాన్ని చూసి యీ మన సితిలో ఆ పాఠం చెప్పడంకన్న రసాభాసము వేరే ఉండదనుకున్నాడు.

ట్యూషన్ ప్రారంభించి ఒక వారం రోజులయింది.

ఈ వారం రోజులూ సుమిత్ర రూపం కాని, వాక్కు కాని, అడుగు సవ్వడి కాని కనపడలేదు, వినపడలేదు సుబ్బారావుకి.

నిరాశ మెల్ల మెల్లగా వల్లవల్లగా ఆవరిస్తోంది సుబ్బారావుని. నీరసం వస్తోంది.

అతనిమీద అతనికిగల విశ్వాసం సన్నగిలి వేసవికాలపు ఏటిపాయలాగ ఛయపడి సిగ్గుపడి ఎడుపులాంటి యిసుక నేలమీద యింకిపోతోంది.

అద్దంలో అతని కిరీట ప్రతిబింబం హెచ్చరించడం మానివేసింది.

ఇటువంటి విపత్ సమయంలో — ట్యూషన్ చెప్పి వీధి గేటుదాకా అడుగులు వేసిన సుబ్బారావుని

'మేష్టారూ, అక్కయ్యగారు మిమ్మల్ని పిలుస్తోంది.' అన్నాడు గోపీ. గోపీ ఆ సమయంలో మురళి వాయిస్తూన్న బాలకృష్ణుడిలాగా కనుపించాడు సుబ్బారావుకి. బదులుగా ఆశగా గోపీ వెనకాలనే హాలుదాటి ఏవేవో గదులుదాటి ఓ గదిలోకి వెళ్లాడు.

ఒక పెద్దగదిలో విరుగుడు చేవకర్రతో చేసిన సాగసైన మంచం మీద మెత్తని వెల్వెట్ దిండ్ల నానుకుని వడిలీ వడలని పువ్వులా పడుకుంది సుమిత్ర.

కిటికీలకి తెరలువాల్చి ఉన్నాయి. గోడలలోనే అమర్చబడిన విద్యుద్దీపాలు నీరెండలాంటి కాంతిని గది అంతా ప్రసారిస్తున్నాయి.

'రాండి మేష్టారూ' అంది సుమిత్ర.

అలవాటులేని ఆ పరిసరాలకీ, స్నేహశీలమైన ఆమె ఆహ్వానానికీ తొట్రుపడుతూ ఆమె చూపించిన కుర్చీలో ఆమె మంచానికి అనతిదూరంలోనే కూర్చున్నాడు.

'నిన్నటి నుంచి జ్వరంగా ఉంది. ఒకరైనీ ఏమీ తోచడం లేదు. పోనీ మీతో కబుర్లాడుతూంటే—' నవ్వింది సుమిత్ర.

'తప్పకుండానండి.'

'మీకేమీ పనిలేదుకదా.'

'ఏం లేదండి. ఈ ఒక్క ట్యూషనే నాకువున్నది.'

'అయితే యింక చిక్కు లేదు.'

ఈ రోజున చెల్లెల్నీ తల్లినీ సినిమాకి తీసుకువెళతానని రెడీగా వుండమన్నాడు సుబ్బారావు. వాళ్ళు కనిపెట్టుకుంటారన్న బాధని గట్టిగా నొక్కిపట్టి నోరెత్తకుండా వున్నాడు.

వాళ్ళ కబుర్లు సుబ్బారావు స్కూలునీ, లేటెస్టు పిక్చరునీ, సుమిత్ర కాలేజీనీ, స్పోర్ట్సునీ, రాజకీయాల్ని ఒక్కొక్కటే దాటి చివరకు సంగీతందగ్గరకు వచ్చాయి. సంగీతదర్శకులనీ, పాటేవాళ్ళని అందరినీ తిరగేసి చాలామటుకు ఇద్దరూ చాలావిషయాలలో ఏకాభిప్రాయం కలిగివున్నట్లు తెలిసికొన్నారు.

'మీరేమైనా పాడండి మేష్టారూ.'

సిగ్గుపడ్డాడు సుబ్బారావు. పాడాలి తప్పదంది సుమిత్ర. సుబ్బారావు పాడాడు. నిజంగా బాగాపాడాడు. సుమిత్ర నిట్టూర్చింది.

'ఏదేం' అన్నాడు సుబ్బారావు.

'మీపాట నన్ను కదిలించేసింది.'

భారతరత్న బిరుదు యీ మెప్పుముందు ఏపాటిది! ఎనిమిది గంటలకు వెళతానని లేచాడు సుబ్బారావు. సుమిత్ర కృతజ్ఞతతో 'థాంక్స్. మీస్నేహం కలగడం నా అదృష్టం' అంది.

తాగి మైకంతో ఉన్నవాడిలా ఇంటికి వెళ్ళాడు. తల్లికీ చెల్లెలికీ ఏదో సాకు చెప్పాడు. టేబిలుమీద అద్దంలో తన ప్రతిబింబాన్ని ఆదేపనిగా చూసుకున్నాడు. ఎప్పుడూ లేని కాంతి ఆకళ్ళల్లో! ఎప్పుడూ లేని అందం ఆ మొహంలో!

భోంచేశాక చెల్లెలు 'అబ్బ, గోంగూర పచ్చడిలో కారం ఎక్కువయింది బాబూ' అంది.

'గోంగూరపచ్చడేమిటి' అని విసుగ్గా అడిగాడు సుబ్బారావు.

'నువ్వు తినలేదూ' అని అడిగింది చెల్లెలు.

'ఎప్పుడు?'


'ఇప్పుడే.'

'ఎక్కడ?'

'ఇక్కడే. అదేమిటన్నయ్యా అలా మాట్లాడుతావ్. ఇప్పుడన్నంలో కలుపుకుని తినలేదూ'...

సుబ్బారావు కాబోలనుకున్నాడు. అతని ఉదాత్త మనస్థితిలో చప్పు గోంగూరపచ్చడి వంటి విషయాలకి తావులేదు.

అతనికి కలతనిద్ర పట్టింది. నిద్రలో సుమిత్ర కనబడింది. మెత్తని తెల్లనివొంపులు తీరిన ఆమె వొళ్ళూ, వొంటిమీద కొంచెం నలిగిన తెల్లని వాయిల్ చీరా, సంస్కరింప



బడని ఆమెజుట్టు చిందరవందరగా ఆమె నున్నని మెడమీదా, బుగ్గలమీదా - జ్వరం వేడికి మరికాస్త ఎరుపెక్కిన చిన్ని పెదవుల కదలికా— ఈ అప్రయత్న అలంకృతి మైన ఆమెరూపంలోని సహజసౌందర్యం అతని మనస్సుని వెయ్యి అత్తరుసీసాలు పగలగొట్టి నంత సౌరభంతో ముంచెత్తి ఉక్కిరిబిక్కిరి చేసింది.

తర్వాతరోజున ట్యూషను ఇంకా చెపుతూండగానే లోపలినుండి సుమిత్ర ‘నమస్తే మేష్టారూ’ అంటూ వచ్చింది.

‘నమస్తే నమస్తే’ అంటూ లేచినిలబడ్డాడు సుబ్బారావు. ‘మీ ఒంట్లో ఎలావుంది.’

‘ఈ రోజున నయమే. చారూ అన్నం తిన్నాను. అలా షికారు పోదాం రండి. మీ కంపెనీ వుంటే—’

‘ఇంకా ట్యూషన్...’ నసిగాడు సుబ్బారావు.

“ఫర్వాలేదులెండి...ఒరేయి గోపీ,పోయి ఆడుకో.’

కారు తిన్నగా నది వొడ్డుకి వెళ్ళి ఆగింది. ఇద్దరూ దిగారు. అంతా నిర్జనంగా వుంది. ఇసుక ఉన్న స్థలంచూసి ఇద్దరూ కూర్చున్నారు. ఇటూఅటూ తోటలు, తోటగట్లమీద వరుసల్లో వందలకొద్దీ తాటిచెట్లు, తాటితోపు వెనుక ఆకాశంమీద ఎర్రని కుంకుమ, నదిమీదనుంచి అలలు అలలుగా చల్లనిగాలి, గాలికి కదలుతున్న ఆమె ముంగురులు, ఆమె షిఫాన్ చీర పైట, పైట అంచు అలా అలా కదలి అతని కళ్ళనీ మొహాన్నీ తగలడం—

వాళ్ళ మాటలు ఎక్కడనుంచి ఎక్కడికి వెడుతున్నాయో తెలియదుగాని చటుక్కున ఆమె ఇలా అడిగింది. ‘మీరింకా పెళ్ళి చేసుకోలేదేం?”

“నన్నెవరు చేసుకుంటారు?”—గొప్ప డిప్లమసీ ఉపయోగించి అన్నాడు సుబ్బారావు యీమాట. ఇలాగ అన్నందుకు తన తెలివికి తనే ఆశ్చర్యపోయాడు. ఇప్పుడు సుమిత్ర ఏం జవాబు చెపుతుంది? ఆ జవాబులో తన భవిష్యత్తు గర్భితమై ఉంటుంది.

“ఎవరయినా చేసుకుంటారు. మీకేం, దొరలా ఉన్నారు” అంది సుమిత్ర నవ్వుతూనా సీరియస్ గా.

సుబ్బారావుకుండె గబగబ కొట్టుకుంది - ఆనందంవలన; ఆ జవాబులో సూచింపబడిన అర్థంవలన; చటుక్కున ఆమె మృదుహస్తాన్ని చేతిలోకి తీసుకుని ముద్దెట్టుకోవాలనుకున్నాడు. కాని అప్పుడే కాదు. ఇప్పటికి రెండవ మెట్టుఎక్కాడు. మొదటిమెట్టు వాళ్ళింట్లో ట్యూషన్ కుదరడం!

రోజులు గడుస్తున్నాయి. రోజూ కాకపోయినా రెండు మూడు రోజులకొకసారైనా ఇద్దరూ షికార్లు వెళుతున్నారు. సినిమాలకి వెళ్తున్నారు. పరిచయం గాఢతరమౌతోంది. డ్రైవ్ చేస్తోన్న సుమిత్ర, కబుర్లు చెప్పే సుమిత్ర, పచ్చికమీద చేతులు తలాడగా పెట్టుకుని ఆకాశంలోకి చూస్తూ పడుకున్న సుమిత్ర, చిరుకోపం నటించే సుమిత్ర—ఇన్ని రకాల రూపాలు, వ్యక్తిత్వాలు, అందాలు సవరించుకుని సుమిత్ర అతని మనస్సునీ కళ్ళనీ గుండెనీ ఆక్రమించివేసింది.

సుబ్బారావు ఇంటిపనులు చూడడమే మానివేశాడు. తల్లికి దగ్గువస్తే మందు తీసుకురాడు. చెల్లెలికి రిబ్బనుముక్క కూడా కొనడు. వంటచెరకు అయిపోయిందని వరుసగా మూడురోజులు చెప్పి నాలుగవ రోజున తల్లి ఏడిస్తే అప్పుడు తీసుకువచ్చాడు. ఎందుకంటే అతనికి తీరుబడిలేదు. ఈ కాలం సరిపోవడమూ లేదు. సుమిత్రనిగురించి ఆలోచించుకోవాలి కదా, కలలు కనాలి కదా, తర్వాత ఆమె ఇంటికి వెళ్ళేందుకు డ్రెస్ వేసుకోవాలి కదా, నెల జీతం పెట్టి, మాంచి పాంట్లూ, బ్లౌజులూ, స్నో, పౌడరు, బ్రిల్ క్రీమ్, సెంట్లూ కొనేవాడు కదా. ఇవన్నీ వొంటికి రాసుకోవాలి, తయారవాలి. అప్పుడు సుమిత్ర దగ్గరకు వెళ్ళాలి. మరి యింటిపనులు చూసేందుకు తీరికేది! తీరిక ఉన్నా డబ్బేదీ? తాను మాత్రం ఏం చెయ్యగలడు పాపం!

‘ఏరా సుబ్బా, జీతం అంతా అలా తగలేసే నెల ఎలా గడుస్తుంది రా,’ అంది తల్లి. మాట్లాడలేదు సుబ్బారావ్.

‘మమ్మల్ని బతికుండమన్నావా, పస్తులుండి చావమన్నావా.’ నాలుగు రోజులు పోయాక అడిగింది తల్లి. వినిపించుకోలేదు సుబ్బారావు.

‘నా ప్రారబ్ధం నాయనా. ఇంకా ఎన్నాళ్ళు చుట్టుపక్కలవాళ్ళ దగ్గర అప్పులు చెయ్యను. ఇంక నేను నుయ్యో గొయ్యో చూచుకుంటాను. నా కర్మ. నా కర్మ’ తలబాదుకుని ఏడుస్తోంది పదిరోజులు పోయాక తల్లి. ‘నీఫాషన్లూ, నీ సుఖమే ఎప్పుడూ నున్నూ. నేనూ ఎక్కడేనా దాసిపిల్ల కింద చేరి అంట్లు తోముకుని బతుకుతానులే అన్నయ్యా’ కన్నీళ్ళు వరదలై పారాయి చిన్నారి చెల్లెలు లేత బుగ్గలమీద ......

‘ఏమన్నయ్యా యిన్నాళ్ళొచ్చాయి బుద్ధి ఉండొద్దూ. తల్లినలా ఉసురు పెడుతున్నావ్.’ అంది మజ్జిగపోసి మనిషి.

ఏడుపొచ్చింది సుబ్బారావుకి. తల్లి కాళ్ళు పట్టుకున్నాడు. బతిమాలాడు. తనకీసుమిత్రకీ గల పరిచయాన్నిగురించి చెప్పుకున్నాడు. ‘సుమిత్ర నన్ను తప్పక పెళ్ళిచేసుకుంటుందమ్మా. ఇంక మనకి కష్టాలు ఉండవ్,’ అనీ చెప్పాడు సుబ్బారావు.

‘అయ్యో వెర్రినాయనా. ఆమెకోటీశ్వరురాలి బిడ్డరా నాయనా. నక్క ఎక్కడ నాగలోకం ఎక్కడరా సుబ్బా’ అనికొడుకు అమాయకత్వానికి జాలిపడింది. ఈసారి సుబ్బారావు మళ్లీ చెప్పాడు ఈకాలంలో ప్రేమకి ఇచ్చేవిలువ, ప్రేమించినవాళ్ళని తప్ప పెళ్ళిచేసుకోని భారతీయ తరుణీమణుల వికాసమూ, సుమిత్రతో తన కారు షికార్లూ, నదీసైకత విహారాలూ...‘అమ్మ ఆమె పడకగదిలోకికూడా నేను నిరాఘాటముగా వెళ్ళిపోతానమ్మా. ఇంకేం చెప్పమన్నావు. నమ్మ నామాట నమ్మ’ అన్నాడు.

తల్లికి నమ్మకతప్పలేదు. కళ్ళు పెద్దవి చేసుకుని వింది. ఆధునిక యువతుల స్వేచ్ఛని గురించి విన్నదేకాని తనకుమారుని ప్రేమించేటంత పరిణామానికి వచ్చిందన్న సంగతి గుర్తించలేకపోయింది. మొన్నటివరకూ ఈ కాలపుపిల్లలు పాడైపోతున్నారన్న నిర్ణయాన్ని ఆమె సడన్ గా మార్చివేసుకుంది. తృప్తిగా నవ్వుతూ, ఆనందం కలకలలాడే మొహంతో తల్లి కొడుకును అస్పష్టంగా ఆశీర్వదించింది. పక్కనే వింటోన్న చెల్లెలు కళ్ళల్లో ఆశ, మెరపు, హాయి—ఝులంఝులించాయి.

తల్లి లేచి లోపలికివెళ్ళి తిరిగివచ్చి కొడుకుచేతిలో ఒక బంగారుకాసు పెట్టి ఇలాగ అంది: ‘నాయనా. ఇంటి కంతటికీ ఇదే బంగారం. చెల్లెలికి శ్రావణానికి లోలకులు చేయించాలని ఉంచాను. ఇది ఎక్కడేనా తాకట్టుపెట్టి కావల్సినసరుకులు తీసుకురా. మళ్ళీ విడిపించుకుందాం-దేవుడి దయవుంటే’

‘దేవుడిదయఅంటే అన్నయ పెళ్ళేనా’ అంది తెలివైన చెల్లెలు. (తాకట్టు అంటే గుండెలో కలుక్కుమన్నా కాసుని జాగ్రత్తగా జేబులో పెట్టుకొని వెళ్ళిపోయాడు సుబ్బారావు

ఆ రోజున ఉదయమే సుమిత్ర ఆదేశానుసారంగా సుమిత్ర యింటికి వెళ్లాడు. ఆమె నవ్వుతూ గేటుదగ్గరే ఎదురొచ్చింది. ఆమె విదేశీయమైన శాక్ తొడిగి పైన అందమైన బనీను వేసింది. జుట్టుని వెనకాల ముడవేసి

(64-వ పేజీ చూడండి)


### “ఏకాభిప్రాయం”

బిచ్చగాడు: యీ యింట్లో కుర్రవాడు మొదలు పెద్దవాళ్ళదాకా ఒకటేమాట ‘ఫా’ ‘ఫో’.

గృహయజమాని: ఔను మా అందరదీ ఒకటేమాట. మా యింట్లో భేదాభిప్రాయలు లేవు. ఏకాభిప్రాయం! ఏకగ్రీవం!!

వాదిళ్ళ రామచంద్రరావు, సికింద్రాబాదు

# ఆంధ్రపత్రిక గళ్ళనుడికట్టు 14



## ఆధారాలు

### అడ్డము

1. చంద్రకళ కనిపించే అమావాస్య సినిమాలకు చెందిన మనిషి.
4. కాకౌరవములో ఎంతపొగరున్నది!
6 రాత్రిమీద నాట్యమాడేది.
8. అలమరలో దాచిన మిఠాయి.
9. సమావేశం.
10. ఏడున్నర గడియలు.
11. చిన్నకూర్పులో సకలం చిన్నదై పోతుంది.
13. పూర్తం రావాలంటే 9 అడ్డం పక్కన భాగంగా ఉన్న నిలువు గడి పూర్తి కావలసిందే.
14. నాయకుడు జట్టు తయారు చెయ్యడం.
15. స్వాగతం ఇస్తుంటే జరిగింది.
16. శత్రువు పక్కకి తిరిగాడు.
18. కనకం, బంగారు వస్తువులు, విరివిగా ఉంటే పడేగాబరా.
20. చంద్రకళ లేని అమావాస్యలో కోకిలకూత.
22. కోడెదూడ.
23 బాణం ఉంచేది బాణంలాంటిదే.
24 నేను అభిమానిని అనే స్త్రీ.
26. తిమరు వాతపెట్టిన పిదప.
27. మచ్చలేనిది.

### నిలువు

2. నిదంప వేడికి కరిగిపోతుంది.
3. పిలిచి మొదట ఇటుతిప్పి రాసేది.
4. వేడి
5. సభకు రయమున వెళ్ళడంలో తొందర.
7. కాళ్ళకు పూసుకునేది.
8. వినోదం.
11 కిరీటం గల కావ్యం
12 ఇనుముతో చేసినా బంగారంలాంటిదే.
16. కొండవిరిగి పడడంలో తలకిందు లైంది.
17. ఒక తెలుగు సినిమాతార అభిమాన పాత్ర.
19. పాటలు పాడేది.
20 నాగలి-చివరఉన్న అపశక్తి
21 ప్రాణుల దేశం
24. తల్లి
25. యుద్ధం తలకిందులైంది,

## 13-వ నుడికట్టుకు జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| పా | | ఎ | త్తు | | నా | వే | | లు |
| ర | గ | డ | | | | ట | ము | కు |
| ము | | బా | | | | కొ | | కు |
| | కి | టు | కు | | అ | డు | గు | |
| | | | ము | ఖా | రి | | | |
| | ప | గ | లు | | ది | లా | సా | |
| అ | | డ | | | | లా | | జా |
| స | ర | స | | | | జ | ము | న |
| లు | | రి | క్ష | | గా | లం | | కి |

## సుందరీ-సుబ్బారావు

(37 పేజీ వ తరువాయి)

కోపలం భుజాలమీద కుచ్చులాపడేటట్లు చేసింది. ఆ దుస్తులలో ఆమె అవయవాల సౌంకం స్ఫుటంగా, మరీ ఆకర్షణీయంగా ఉంది. ఆమె చేతిలో బాడ్మింటన్ బాట్ వుంది.

సుబ్బారావు రెప్పలల్లార్పకుండా ఆమెని చూశాడు.

'ఏం యీ డ్రెస్ బావులేదా' నవ్వుతూ అడిగింది సుమిత్ర.

'చాలా బావుంది. మీరు అప్సరసల్లా ఉన్నారు.'

'ఊర్వశినా తిలోత్తమనా' కిలకిలనవ్వింది 'రండి ఒక గేమ్ వేసుకుందాం'

బాడ్మింటన్‌లో మంచి ఆటగాడయిన సుబ్బారావు మూడు గేములూ ఓడిపోయాడు. ఆమె అందాన్ని అవయవాల్ని తనివితీరక చూసే అతనికి కోలుబంతి కనపడనేలేదు.

'మీరుపరాగ్గా ఆడారు. మీరు మంచి ప్లేయరని విన్నాను. ఆడదాన్ని కదా అని పాపం దయతలిచారుకదూ' చిరు కోపంతో అందిసుమిత్ర.

'నోనో—మీ రీ వేళ నిజంగా బాగా ఉన్నారు—ఆఁ—ఆడారు' అన్నారు. విరగ బడి నవ్వింది సుమిత్ర. ఆ నవ్వుకి — ఇదే మిటి ఈ తెల్లని పారిజాతపూలదండలు ఎవరో విసురుతున్నారని యిటూ అటూ చూశాడు సుబ్బారావు.

వారంరోజులు పోయాక అక్కడే ఆ బాదంచెట్టుకింద కూర్చుని వాళ్ళిద్దరూ మాట్లాడుకో వడంక నుక పాఠకుడు పనిఉంటే తెల్లబోతాడు. వాళ్లు 'మీరు' అనకోవడం మానివేశారు. 'నువ్వునువ్వు' అని చాలాసన్నిహితంగా చనవుగా మాటాడుకుంటున్నారు.

'నువ్వెవర్నీ ప్రేమించలేదా సుమిత్రా'

'ఉహుఁ'

'అయితే నువ్వు పెళ్లాడవా'

'ఉహు—సన్యాసిగా ఉంటా'

'అబ్బ నిజం చెవుమా'

'నీమాటకేంగాని మరినువ్వు'

'నేనా—నేను నేను...'

తడబడ్డాడు సుబ్బారావు.

'ఊఁ—చెప్పవోయి'

'ఒక దివ్యసుందరీమణిని ప్రేమించాను'

'ఎవరూ...?'

'పేరుచెప్పకూడదు'

'పోనీ, ఏవూరూ?'

'ఈ ఊరే—'

'ఎక్కడుంది యీ వూళ్ళో?'

'ఎక్కడ—యిక్కడే'

'ఇక్కడా—' తెల్లబోయి యిటూ అటూ చూసింది సుమిత్ర.

'ఇక్కడ' అంటూ గుండెలు చూపించాడు సుబ్బారావు.

'ఓస్. అంతేనా' అంటూ పకపక నవ్వింది సుమిత్ర.

సుబ్బారావు ఒక్కసారి తన హృదయం విప్పి ఆమెముందు పెడదామనుకున్నాడు.

'నువ్వులేనిదే నేను బ్రతకలేను. నా ప్రతి అణువులో, ప్రతి ఊహలో నువ్వే నువ్వే.' అనేసి ఆమె పాదాలమీద పడిపోదామనుకున్నాడు. కాని సుమిత్ర చటుక్కున లేచి "ఇక పోదాం సుబ్బారావ్. ఆలస్యమై పోయింది' అంటూ విష్‌చేసి లోపలికి వెళ్ళిపోయింది. (మిగతా వచ్చేవారం ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7. Thambu Chetty Street Madras-1. Editor S. Sambhu Prasad.




(గతసంచిక తరువాయి)

ఆలస్యంగా స్కూలుకి వెళ్ళిన సుబ్బారావుని హెడ్మాష్టరు పిలిచాడు. ఆయనకళ్లు కోపంతో ఎరుపెక్కాయి.

'మీ ప్రవర్తన ఏం బాగులేదు.'

............

'మీరు క్లాసులకి సరీగ్గా రావడంలేదు. పాఠాలు సరీగ్గా చెప్పడంలేదు. మీమీద అన్నీ కంప్లైయింట్స్—'

'.....వంట్లో బాగుండలేదండి.'

'నేనలాగ నమ్మను. ఎప్పుడూ ఆ కోటీశ్వరరావు గారింటిదగ్గరే ఉంటావట—పోనీ యిక్కడ రిజైనిచ్చి అక్కడ వుద్యోగం చెయ్యరాదూ.'

'.........'

'చూడు యీనోట్సు నువ్వు చెప్పినదేనా' అంటూ ఒక పుస్తకం పైకి తీశాడు హెడ్మాష్టరు.

'అవునండి.'

'గుండెకాయలో ధమనులూ సిరలూ ప్రేమలూ ఉండును—ఇదేం సైన్సు!'

'.........'

నువ్వు చెప్పినదేనా—ఏమిటి, ప్రేమలుకూడా సైన్సేనా.'

'.........'

'మనస్థిమితంలేదా. మాట్లాడవేం'

'చూడు సుబ్బారావు. నిన్ను చూస్తే జాలి వేస్తోంది. నువ్వేదోబాధ పడుతూన్నట్టుంది. మనిషినిచూస్తే ఆరోగ్యంగానే ఉన్నావు. కాని నీమూలాన పిల్లల చదువు దెబ్బతింటోంది. పోనీ కొన్నాళ్లు, సెలవు పెట్టరాదూ.'

'నేనూ అదే అనుకుంటున్నానండి.'

'జీతనష్టం మీద నీకు సెలవిస్తాను. కావాలా.'

'కావాలండి.'

'ఎన్నాళ్ళు.'

సుబ్బారావు ఆలోచించాడు. 'ఒక నెల అండి.'

'సరే, అప్లైచేసుకో. ఈ నెల్లాళ్ళూ విశ్రాంతి తీసుకుని మందుచ్చుకో మనస్థిమితానికి.'

'చిత్తం.' అన్నాడు సుబ్బారావు. మనసులో మాత్రం 'పోవయ్యా. ఇక ముందు మనజాతకం నీకేం తెలుసును' అనుకున్నాడు. పరిశుద్ధమైన ప్రాణవాయువును ఒక్కసారి గుండెలనిండా పీల్చి ఉత్సాహంగా స్కూలు ఆవరణదాటి ప్రపంచంమీద పడ్డాడు.


సెలవు పెట్టిన సుబ్బారావుకి వారంరోజుల వరకూ సుమిత్ర కనుపించనేలేదు. ఆమె స్నేహితురాండ్రతో ఏవో ప్రోగ్రాములూ, పిక్నిక్‌లూ మొదలైనవి జరుపుకోవటం వలన ఆమెయింటిదగ్గర లేకుండాపోయింది. తర్వాత రోజున నాలుగు దాటాక వెళ్లాడు సుబ్బారావు.

'మీ అక్కయ్య వుందా.' అని అడిగాడు గోపీని.

'ఓ' అంటూ గోపీ సుబ్బారావుని ఆమె గదిలోకి తీసుకెళ్లాడు. ఆమె అక్కడలేదు. 'కూర్చోండి. ఎక్కడుందో చూస్తాను' అంటూ గోపీ పరుగుతీశాడు. సుబ్బారావుకి చాలా కోపంగా ఉంది. వారంరోజులు తనని ఇంత విరహవ్యథలో ముంచి చంపడానికి ఆమెకి అధికారం ఎవరిచ్చారు? ఆహగాలి అనుకున్నాడు.

గది ఆనుకునిఉన్న బాత్ రూమ్ తలుపు తీసుకుని సుమిత్ర వచ్చింది. తువ్వాలు చుట్టబెట్టుకుని 'ఓ-సుబ్బారావ్' అంటూ ఆమె గదిలోంచి బాత్‌రూమ్‌లోకి ఒక్కపారిగా పరుగెత్తి తలుపులు వేసుకుంది. నీటిబిందువులు ముత్యాల్లా వొంటిమీద, ముంగురుల చివరలా మెరుస్తూంటే, తెల్లని వొంటివొంపుల్ని దాచలేని తువ్వాలుతో, గుండ్రని అందమైన పిక్కలతో, అందానికి మోడరన్ ఎడిషన్‌లా

# మీరు తెలుసుకోవడం మంచిది




దాంపత్య సుఖాలు అనుభవించుచునూడ, అపరేషను మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు కనిపెట్టిన నవీనమైన 21 మార్గాలు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భంరాకుండా చేసే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా ఎక్కువ ఖర్చు లేకుండా పెంచే మార్గాలు, అవసరమైన బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఏ. వారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వగ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. వెల రు. 3-50. పోసు ఖర్చులు ఉచితం. మూర్తి & వినాయకం, 88, పీటర్సు రోడ్డు, మద్రాసు-14కు ఉత్తరం వ్రాస్తే మీకుకూడ ఒక పుస్తకం వి. పి. ద్వారా పంపబడును.


# సుందరీ-సుబ్బారావు

జలసుందరిలా ఒక్క నిముషం మెరుపులా మెరసిన ఆమెరూపం అతన్ని మూర్ఛుణ్ణి చేసింది. అలాగే నోరావలించి ఉండిపోయాడు.

బాత్ రూమ్ తలుపు సన్నగా తీసి 'ఆ మంచం మీద చీర యిలా యిస్తావా సుబ్బారావ్' అంటూ నవ్వుతూ సిగ్గుతో అడిగింది సుమిత్ర. గబుక్కున తేరివి తెచ్చుకున్న సుబ్బారావు 'సారీ-సారీ నేను హాల్లో వెయిట్ చేస్తా'నంటూ గదిలోంచి వెళ్ళిపోయాడు కంగారుగా.

తర్వాత కార్లో యిరువురూ బజారుకి వెళ్ళారు. సుమిత్ర షాపింగ్ చేసింది. ఖరీదైన చీరలూ, పౌడర్లూ, ఒక అంపైన నెక్లేసూ కొంది. వాటికన్నింటికీ ఖరీదు తానివ్వగలిగితే-అనుకున్నాడు సుబ్బారావు. ఒక్క గంటలో అయిదారు వందల రూపాయలు సులువుగా ఖర్చుపెట్టిన సుమిత్ర ధనాన్ని చూసి కొంచెం యీర్ష్యపడ్డాడు సుబ్బారావు. అక్కణ్ణుంచి నది వొడ్డుకు వెళ్ళారు. తాటిచెట్ల వెనుక సూర్యుడు తాగిన వాడిలా ఎర్రగా ఉన్నాడు. తాటిచెట్ల పొడుగాటి నీడలు నదీజలాలమీద పడి కదలుతున్నాయి. సుమిత్ర ఈ వేళ ఏదో గంభీరంగా ఉంది.

'ఎల్లుండి నా పుట్టిన రోజు సుబ్బారావ్. పంధొమ్మిది వెళ్ళిపోతాయి,' ఆమె అలా అంటూంటే ఆమె గొంతులో ఏదో బాధ ఉన్నట్టు తోచింది సుబ్బారావుకి. ఆమెపుట్టిన రోజుకన్న పవిత్రమైన దినం పంచాంగంలో ఎక్కడా ఉండదని సుబ్బారావుకి తెలుసును. పవిత్రమైన ఆ రోజున ఆమెనడిగి తన ప్రేమ విషయం తేల్చుకోవాలనుకున్నాడు.

'తర్వాతి రోజున నేనూ నాన్నా అమ్మా అందరం బెంగుళూరు వెళ్ళుతున్నాం'

'బెంగుళూరా!' తలమీద పిడుగు పడినట్టయింది సుబ్బారావుకి.

'అవును'

'ఎందుకూ'

'మా మేనత్త అక్కడుంటోంది'

'అయితే యిప్పుడెందుకూ. బెంగుళూరు వేసవిలో వెళితే చల్లగా ఉంటుంది-టూ'

'మా బావ వొచ్చాడుగా.'

'ఎక్కడినుంచి'

'అమెరికానుంచి. టెక్నాలజీలో ఏదో పెద్ద పరీక్ష ప్యాసయాడు.'

'అయితే మీరెందుకూ వెళ్లడం'

'ఊరికినే-మా మేనత్త మరీ మరీ రమ్మని వ్రాసింది'

'మీ మావయ్య ఏం చేస్తూంటాడు.'

'అక్కడ టెక్స్‌టయిల్ ఫాక్టరీ యజ




¼, ½, 1 పౌను ప్యాకెట్లలో లభించును. మరియు పౌ.20. పౌ.7. పౌ. 3 & పౌ. 1 గాలిచొరని డబ్బాలలో లభ్యమగుచున్నది. ప్రాతినిధ్యము లేని ప్రదేశములలో ఏజన్సీలు కావలెను.

**my Coffee**



"My Coffee is my CHOICE"

వివరములకు:


మై కాఫీ కంపెనీ,

నెం. 84, సైడెన్‌హామ్స్ రోడ్, వేపేరి, మద్రాసు-7

**PAKCO** ప్యాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్, క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్-ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు:

Grams: "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd. 1903)

Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

ఉంటాడు మీ బావ అని అడగాలని 'ఎన్నాళ్ళుంటా రక్కడ.' అన్నాడు సుబ్బారావు.

'అక్కడ పదిపదిహేనురోజులు.'

'అయితే నన్ను మర్చిపోతా వన్నమాట.'

'ఛా! అదేవిటి సుబ్బారావ్. నిన్ను కలలో అయినా మర్చిపోతానా, నా ప్రాణ స్నేహితుడివి.'

చాలు అనుకున్నాడు సుబ్బారావు. జన్మ ధన్యమయింది. ఇంతకన్న ఏ ఆడది నోరు విడిచి చెప్పగలదు' అనుకున్నాడు.

తర్వాతిరోజున సుబ్బారావు ఎక్కే గుమ్మమూ, దిగే గుమ్మమూ. సుమిత్రకి పుట్టిన రోజుకి ప్రెజెంటు యివ్వాలంటె డబ్బేదీ, అందుకే ఎరుగున్న వాళ్ళ, ఎరిగీ ఎరగని వాళ్ళ యిళ్ళన్నీ తిరిగాడు. సాయంత్రానికి అయిదురూపాయలా వచ్చింది. చొక్కా మాత్రం చెమటతో తడిసి ముద్దయింది.

తిన్నగా ఒక షాప్‌లోకి వెళ్ళాడు. చేతి నున్న వాచీ తీసి యిచ్చి పాతిక రూపాయలు తెచ్చుకున్నాడు. తీసి యివ్వడం అంటే అమ్మేశాడన్నమాట. తాకట్టు అయితే పదిహేనుకి మించి యివ్వనన్నాడు మరి షావుకారు. ఎప్పుడో ఎనభై రూపాయలెట్టి కొన్న వాచీకి అంతకన్న యిచ్చేవాడు ఈ పృథివిలో అంటే యీ వూళ్ళో-లేడన్న షావుకారు మాటల్ని పరమ సత్యంగా తీసుకుని అమ్మేశాడు.

ఆ రాత్రి అంతా నిద్రలో దుస్స్వప్నాలూ సుస్వప్నాలు రెండూ కలిసివచ్చి, విశ్రాంతి లేనివాడుగా చేశాయి తను అమ్మిన వాచీ గాలిలో ఎగిరి శూన్యంలోకి స్పుట్నిక్ లా దూసుకు పోయినట్టూ, సుమిత్ర దెయ్యం అయి 'నువ్వే కావాలి నువ్వే కావాలి' అని పీక్కు తింటున్నట్టూ, తను రైలుకింద తల పెట్టినట్టూ, సుమిత్ర జడలో తను పువ్వులు ముడుస్తున్నట్టూ, సుమిత్ర తనని నదివొడ్డున తోటచెట్ల మాటున మసక మసక చీకట్లో ముద్దు పెట్టుకుంటున్నట్టూ......

ఆ రోజు బాగా ఆలస్యంగా లేచాడు. వొళ్ళంతా బరువుగావుంది. మొహమైనా కడుక్కోకుండా అద్దంముందు కూర్చుని తన మూడూ బై అయిదవవంతు మొహాన్ని చూసుకున్నాడు. జుట్టు మొహంమీద పడుతోంది. కళ్ళల్లో నిద్రతాలూకు చీకటిరోద యింకా వుంది. కండలు తిరిగిన ఛాతీ చేతులూ బలంగా నేతన్నా జడంగా ఆ బల్ల నానుకుని అంటుకునిపోయాయి. సుబ్బారావు ఆలోచించుకోవడం మొదలెట్టాడు.

తనలో ఎందుకీ అలజడి!

అస్పష్టమైన భవిష్యత్తుకలన.

ఆమె అంతకన్న తన యిష్టాన్నీ ప్రేమనీ ఎలా వ్యక్తం చేస్తుంది? ఎంత మిలియనీర్ కూతురైనా ఆడదికదా!

తను చాలాకాలం వెయిట్ చేశాడు. వాళ్ళ ప్రేమ తీగలు సాగి, ఆకుతొడిగి పుష్పించడానికి సిద్ధంగావుంది.

కనుక యింక అడిగెయ్యాలి. ఈ పుట్టిన రోజున తేల్చేసుకోవాలి.

తర్వాత బెంగుళూరు కాదు బొంబాయి కూడా వెళ్ళమను! తాను అనుమతి యిచ్చేస్తాడు.

పెళ్ళయాక ఎలా ఉంటుంది. హనీమూన్ ఎక్కడ ఎక్కడ! తను కార్లో తిరుగుతూంటే నూ. శరీరరూపరాక్షసుడు-అనగా హెడ్మాస్టరు పాపం ఏమయిపోతాడు...అలా అలా ఆలోచించుకుంటూ ఉండిపోయాడు సుబ్బారావు.

మేడ అంతా అందంగా అరేంజి చేయబడివుంది. ఆహూతులలో మొదటవచ్చిన సుబ్బారావుని చూసి 'మేష్టారు ముందొచ్చేశారే' అని నవ్వి ఫ్లవర్ వేజులలో పువ్వులు సర్దడంలాంటి చిన్న పనులు పురమాయించింది. నౌకర్లు పని లేకపోయినా - లేకపోవడంవల్లనే-మరింత హడావుడిగా యిటూ అటూ తిరుగుతున్నారు. అతిథులొక్కొక్కరే రావడం, నమస్తేలూ, కరచాలనాలూ, తెచ్చికోలు నవ్వులూ, గొప్పలూ, డంబాలూ, అత్తరు వాసనలూ-అంత శ్రీమంతుల యిళ్ళల్లో లాగే ఉంది.

హఠాత్తుగా కోటీశ్వరరావుగారు సుమిత్రని పిలిచి 'అమ్మాయి! కిళ్ళీలు రాలేదు' అన్నాడు. సుమిత్రకళ్ళల్లో ఏంతో భయం గోచరించింది. చప్పున సుబ్బారావు దగ్గరకు వచ్చి సైకిలుమీద వెళ్ళి పోలయ్యకొట్లో కిళ్ళీలు తీసుకురమ్మని బతిమాలింది. సుబ్బారావు హాల్లోంచి సైకిలు సీటుమీదకి ఒకే గంతులో దూకడంకూడా సర్కస్ ఫీట్ లాంటిదని కొందరి గట్టినమ్మకం.

కిళ్ళీలు తీసుకు వచ్చిన సుబ్బారావుకి ఏ బల్లముందూ సీటు ఖాళీ లేకపోయింది. సుమిత్ర హడావుడిగా ఆడ మగ స్నేహితులతో ఏవేవో కబుర్లు చెపుతూ అయిస్ క్రీమ్ని అందంగా తింటోంది. సుబ్బారావు కొంచెంసేపు నిలబడి సిగ్గుతో అవమానంతో హాల్లోకి వచ్చి నిలబడ్డాడు. కోపంతో అతని పెదవులు వణుకుతున్నాయి. వెళ్ళిపోదాం అనుకున్నాడు. కాని 'సుబ్బారావ్' అంటూ పరుగెత్తుకు వచ్చింది సుమిత్ర. 'క్షమించు-తొందరలో నీమాట మరచిపోయాను. ప్లీజ్. ఎక్స్క్యూజ్ మి' అంటూ అతని చెయ్యి పట్టుకుని తీసుకవచ్చి తన కుర్చీపక్క మరో కుర్చీ వేయించి 'మాక్లోజ్ ఫ్రెండ్. (ఆప్త మిత్రులు) సుబ్బారావ్' అని అందరికీ పరిచయం చేసింది. సగర్వంగా సహాసంగా నెపోలియన్ సైనిక వందనాన్ని పొందుతూన్నట్టుగా సుబ్బారావు నలుదిక్కులా చూశాడు.

ఛీ—ఎంత అపార్థం చేసుకున్నాడు






RATNAMS 'N'-OIL.

అంగవరములు బలహీనత చెంది, చిన్నదనపు తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్యమనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలకపేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైదరాబాద్ (దక్కన్) 2 A.P.



నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నీర్కావి, విప్పత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 20 తు డబ్బీ రు. 8-8-0 పోస్టేజి రు.1-1-0

వి. సి. వి. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిడేప (PO) నెల్లూరుజిల్లా.

కాంఫరాల్

బిళ్లలు

అజీర్ణ విరేచనములు, నీళ్లవిరేచనములు, కలరాకు అమోఘముగాపనిచేయును

— అన్ని షాపులలో దొరకును —

కాంఫరాల్ లేబరేటరీ, పాలకొల్లు.

## ★ సుందరి - సుబ్బారావు... ★

సుమిత్ర అమృత హృదయాన్ని. ఎంత అల్పుడు తాను. ఎంత సంకుచిత మనస్సు గలవాడు! సుబ్బారావు సుబ్బారావుని క్షమించమని నిక్కచ్చిగా చెప్పేశాడు. అందరూ బహుమతులు ఇచ్చి వెళ్ళిపోయాక సుమిత్ర ఒంటరిగా ఉండగా చూసి తను తీసుకు వచ్చిన ఉంగరం—ఆమె కిచ్చాడు.

'ఎంత మంచి వాడవ్ సుబ్బారావ్' అంది కృతజ్ఞతతో సుమిత్ర. 'రా, అలా బాదం చెట్టుకింద కూర్చుందాం కాసేపు.'

ఆ వచ్చినవాళ్ళెవరో, ఎవరికెన్ని మేడలు లేక కార్లు లేక నగలు ఉన్నాయో ఎవరి


## అందమైన అమ్మాయి—మొరటు మృగం

అనగా అనగా ఒకప్పుడు... ఒక మృగం అందమైన ఒక అమ్మాయిని ప్రేమించింది. ఆ మృగం స్వరూపంలో ఎంత వికారంగా ఉన్నా, మధురమైన సరళ స్వభావం కలది. అమ్మాయి కూడ మృగాన్ని ప్రేమించిందని ఎవరైనా చెప్పగలరు.

అమ్మాయి తల్లి ఎంతగానో విలపించింది. "మృగమా నా అల్లుడు! నా కెంతమాత్రం ఇష్టం లేదు" అని వెక్కి వెక్కి ఏడ్వడం మొదలుపెట్టింది. "అదుగో! విన్నే! ఊరుకో. ఊరుకో" అన్నాడు భర్త

"ఊరుకో, ఊరుకో అని అక్కడ కూర్చుని బాగానే అంటారు, మీవల్ల ఏమీ ప్రయోజనం లేదు" అని భార్య విసుక్కుంది.

ఇది జరిగిన తరువాత ఆ మృగం ఒక నాటి సాయంత్రం ప్యారిస్ మిఠాయిల బహుమతి టిన్ తీసుకవచ్చి, కాబోయే అత్తగారికి సమర్పించుకొంది. మిఠాయిలన్నీ ఆమె ఏమీ మిగల్చకుండా, ఆప్యాయంగా తిన్నది. మనసు మారిపోయింది. భర్తవంక తిరిగి "ఏమండీ! చూశారు! బాగా ఆలోచిస్తే, మృగం ఏమంత పెద్దదిగా అనిపించడం లేదు. మంచి అభిరుచి కలది కూడ" అని ఆమె అన్నది.

తనకు తెలుసు నన్నట్టుగా ఆమె భర్త మందహాసం చేస్తూ తల ఊపాడు.



నీతి: ప్యారిస్ మిఠాయిల బహుమతితో మీరు ఎల్లప్పుడూ ఇతరులను సంతోషపెట్టవచ్చు



ప్యారిస్ మిఠాయిలు ఎంతో రుచిగా ఉంటాయి. పరిశుద్ధమైనవి, పుష్టికరమైనవి కూడ, అవి విడిగాగాని, రు 1.75 మంచి రు 5/- వరకు, అందమైన వగిషీ డబ్బాలలోగాని లభిస్తాయి.

తయారి: ప్యారిస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

కొడుక్కెంత కట్నం వచ్చిందో, ఏ యే అమ్మాయిలకి పెళ్లి అయిందో, కొందరి కెందుకవలేదో-ఇటువంటివన్నీ గబగబా ఉత్సాహంగా సుమిత్ర చెప్పేస్తోంది. సుబ్బారావుకి తను అడగాలన్న విషయం ఎలా ప్రారంభించాలా అని అనుమానం, అంతకన్న ఏదో భయం-'నువ్వా సామాన్య మేష్టారువి' అంటుందేమో నన్న దిగులు...

'ఒక పాటపాడు సుబ్బారావ్, ఇందాకటి పార్టీకి తలనొప్పి వచ్చేసింది.'

అంది పెల్లకి తలా పడుకుని అందాల యౌవనాంగి సుమిత్ర.

సందేహాభారంతో బరువెక్కిన గుండె గల సుబ్బారావ్ 'ఈవేళ పాడలేను సుమిత్రా' అన్నాడు.

'పానీలే_నేను రేపు వెళ్లిపోతున్నాగా.' అంది బుంగమొహంపెట్టి.

'నువ్వు వెళ్లిపోతే నాకేం తోచదు.' అన్నాడు సుబ్బారావు ధైర్యంచేసి.

'నిజంగా'

'నా కంతా శూన్యంగా ఉంటుంది.' సుబ్బారావు గొంతు గాద్గదికమైంది.

'నీ మనస్సు నాకు తెలీదుటా. నాకు మాత్రం? నువ్వస్తమానూ జ్ఞాపకం వస్తూంటావు.'

ఈ సమాధానం మళ్ళీ అతని గుండెని తేలిక పరచింది.

'పాడు, సుబ్బారావు—ఒక్కపాట పాడుదూ.'

ఏదో దీనంగా జాలిగా అడిగినటనిపించింది సుబ్బారావుకి. అతనిలో రాబోయే వియోగ వేదన అంతా యిప్పుడే పెల్లుబికినట్టయింది. సహజంగా విషాదభరమైన గొంతు వచ్చేసింది. ఆ చీకటిలో అతనికంఠస్వరం రాలిపడుతూన్న తారల దుమ్ములాగా, బాదం చెట్టు ఆకులమీదనుంచి జారిపడుతూన్న చిరుగాలి వీడుపులాగా హృదయాన్ని బాధగా పోకతోంది. 'ఓ వసంతమా, నువ్వు దూరంగా వెళ్ళిపోతున్నావు. నా మనస్సు వర్షాకాలపు గుఃఖపునీటితో నిండిపోయింది. ఇంక భయంకరమైన హేమంతం వస్తోంది. నేను ఆకులనే అకులని రాల్చుకుని మోడునైపోతున్నాను. శశించి పోతున్నాను.' అని ఆ పాట అర్ధం. ఆ పాట ఒక చెట్టు పాడిన పాటఅని వేరే చెప్పనక్కర్లేదు.

ఆ చెట్టును తానే అనుకున్నాడు సుబ్బారావు. అనుకుంటూనే విలవిలలాడిపోయేడు.

పాట ఆపి మొహంపక్కకి తిప్పడంలో పార్టికోలోని విద్యుద్దీపపుకాంతి అతనిమీద పడింది. అతని కళ్ళమ్మట అశ్రువులు జారడం సుమిత్ర చూసింది.

'అదేమిటి సుబ్బారావు. ఏడుస్తున్నావా?' అంది సుమిత్ర. సుబ్బారావుకి ఏదో అభిమానం ముంచుకొచ్చింది. ఏడవడంవలన తానుసుమిత్రకిలోకువైపోతాననుకున్నాడు. ఎప్పుడూ గంభీరుడూ ధీరుడూ అయిన నాయకుణ్ణి వరిస్తారుకదా అందమైన సుందరీమణులు, అందుకోసం పెద్దఅబద్ధం ఆడేశాడు.

'ఇది నాలో ఒక విషాదస్మృతిని రేపింది సుమిత్రా.'

'ఏమిటది—'

'నామిత్రుడు ఈ పాటపాడేవాడు. అతని దగ్గర నేనిది నేర్చుకున్నాను. అతను తర్వాత పారిపోయాడు.'

'అరెరె!' అంది సుమిత్ర. 'నీది ఎంత సున్నితమైన మనస్సు సుబ్బారావ్,'

కాని సుబ్బారావు చాలా బాధపడ్డాడు. ఆమె సానుభూతిని తనమీదనుంచి తనస్నేహితుడిమీదకి ఫోకస్ చేశాడు. తెలివితక్కువల్ల. ఈపాట బెంగళూరు వెళ్ళిపోయే ఆమెనిగురించే అనీ, ఆ ముక్కలైపోతూన్న హృదయం అచ్చంగా తనదేనని చెప్పివుంటే— ఈ 'అయితే' అన్నప్రశ్న సుబ్బారావు చరిత్రలో సమాధానంలేని క్లిష్టసమస్య అయిపోయింది.

'నువ్వు బుల్ బుల్ వాయిస్తూ పాడితే ఎంతో బావుంటుంది.' – అంది సుమిత్ర

'నీకు బుల్ బుల్ యిష్టమా.'

'చాలాయిష్టం.'

'అయితే ఒకటి కొంటాను.'

'కొదు కొదు. ఇక్కడ మంచివి ఉండవు. బెంగుళూరువెళ్ళగానే కొని నీ పేర పార్సెల్ చేసి పంపిస్తాను. నేను వచ్చేటప్పటికి బుల్ బుల్ మీద నువ్వుపాడాలిసుమా.!

'ఓ - తప్పకుండా' అన్నాడు సుబ్బారావు.

తర్వాతరోజున మఫ్లర్ మొహానికి చుట్టుకుని, ముంగురులు చిలిపిగా నొసట నాట్యం చేస్తూంటే, తెల్లని పలువరుస కన్పించేలా నవ్వుతూ గుడ్ బై చెబుతూ, చేయూపుతూ రైలులో కనుచూపుమేరదాకా వెళ్లిపోయే సుమిత్రని చూసి చూసి బరువుగా నిట్టూర్చి అంతకన్నా బరువుగా అడుగులు వేసుకుంటూ వచ్చేశాడు సుబ్బారావు.

ప్రకృతీ ప్రజలూ అందరూ నిదానంగా కనిపించారు సుబ్బారావుకి. అదే కాదు, అతని మనస్సు ఓఘూయిత్యంతో నిండిపోయింది.

'చూశావా సుబ్బారావు. ఈ 'లాం. బ్రేటా' మోటారు సైకిల్ మొన్ననే కొన్నాను. ఎలావుంది' అన్నాడొక క్లాసుమేటూ ధనికుడూ అయిన మిత్రుడు.

'తప్పకుండా ఏక్సిడెంట్ అయి చచ్చిపోతావు' అందామనుకున్నాడు కాని పేలవంగా నవ్వి 'బాగుంది' అన్నాడు.

'సుబ్బా నీకోసం కష్టపడి పెట్టానురా వడియాలు.' అంది తల్లి.

'తీసుకెళ్లి గోదావరిలో పడెయ్యి.' అన్నాడు విసురుగా సుబ్బారావు. తల్లి విస్తుపోయింది.

'అన్నయ్యా పువ్వులజడ అల్లుకున్నాను చూడు.' అని జడని ముందుకువేసుకుని గర్వంగా చూపించింది చెల్లెలు.

'చదువూ సంధ్యా లేదుకాని పువ్వుల జడలు! ఊరికే యింతింత జుట్టు పెంచుకోవడమూ, వాటికి అత్తరూ పువ్వులూ — నీకు క్రాపింగ్ చేయించి పారేస్తానుండు.' అని విసురుగా వెళ్లిపోయాడు.

సుమిత్ర ఊళ్లో లేనిదే యింత విప్లవం కలుగుతుందని ఎవరు అనుకుంటారు? ఆహారం రుచించక, ఏ కొంతం పడక, నలుగురిలో తోచక, రాత్రుళ్లు నిద్రపట్టక, పగలు ఎప్పటికీ రాత్రి అవక - చిక్కిపోతున్నాడు సుబ్బారావు. అయిదవ రోజున సుబ్బారావుకి పార్సెల్ వచ్చింది. అతని మొహం కలకల లాడింది. రోజూ నది వొడ్డుకిపోయి అరచోటులో కూర్చుని బుల్ బుల్ సారించేవాడు. పాట పాడేవాడు. తాటితోపు తల ఊపేది. నదిలో నీళ్లు ఆనందంతో జలజలమని చప్పుడు చేసేవి.

సుబ్బారావు ప్రేమికుడు. ఇది ప్రేమ తపస్సు.

'ఎరా, అడిగావా ఆ అమ్మాయిని పెళ్లిమాట' అన్నది తల్లి ఒకరోజున. ఏమిటో మధ్యమధ్య ఆమెకి అనుమానం ఎక్కువౌతూంటుంది. ఒక పెల్లాళ్లు సెలవు పెట్టాడు కొడుకు. తాకట్టు మీద తెచ్చిన డబ్బు అయిపోవచ్చింది. ఎండమావుల్ని నమ్ముకుని ఎన్నాళ్లు బతకడం.—ఇదే ఆమె సందేహం.

కాని ఆమె 'బుల్ బుల్' పంపడమూ, ఆమె ఈ తరంలో 'మా మేనత్తతోనూ బావతోనూ నీమాటే చెబుతూంటాను, అని వ్రాయడమూ—ఇది తిరిగీ ఆమెకి అంతనీ ధైర్యాన్ని కలిగించాయి. ఆ ఏడుకొండల

ఒక తత్వశాస్త్రవేత్త పిచ్చాసుపత్రిలో వినోదం సేవిస్తున్నాడు. ఒక పిచ్చివాడిని ఉద్దేశించి "అసలును న్వేఅశోకచక్రవర్తివని ఎందుకనుకోవాలి?" అన్నాడు.

పిచ్చివాడు: "సాక్షాత్తు భగవంతుడే నాతో చెప్పాడు."

మరో పిచ్చివాడు: "అబ్బే నేనేం చెప్పలేదు."

భమిడిపాటివెంకట్రామయ్య,
విశాఖపట్టణం.

# ★ సుందరి - సుబ్బారావు... ★

వాడే తెచుకుంటే ఒడలు బళ్లూ బళ్లు ఒడలు అయిపోవా!

అలాగ పాడుకుంటూ, ఆలోచించుకుంటూ రోజులు గడుపుతున్నాడు సుబ్బారావు.

కాని కాలం సరిపోయేది కాదు సుబ్బారావు ఆలోచించుకోవడానికి. కాలం యిరుకుగా పాత కలకత్తా గల్లీలాగ వుంది. పాపం ఎన్ని ఆలోచించుకోవాలి తాను. సుమిత్రతో తానింతవరకూ గడిపిన ప్రతి క్షణమూ జ్ఞప్తికి తెచ్చుకునేవాడు. ప్రతీ మాటా తనలోతను అనుకునేవాడు. ఆమె ప్రతికదలికనూ ఆలోచించుకుని తన్మయత్వం పొందేవాడు

ఇంక ఎన్నాళ్ళకి వస్తుందో వేళ్ళతో సహా లెక్క పెట్టేవాడు. వచ్చిన తర్వాత బెంగళూరు చల్లనిగాలికి ఆమె వొళ్లూ మొహమూ యింకెంత అందంగా అవుతాయో, తన వివాహ ప్రతిపాదనకి ఎలాగ సిగ్గుపడి ఓరగా చూస్తూ 'అలాగే' అని అంగీకారం సూచిస్తూ నవ్వుతుందో, తమ దాంపత్యజీవితం... ఓ రోజున సుమిత్రకి వేవిళ్లని అమ్మవచ్చి తన చెవిలో ఊదడం కబుర్లు ముద్దులూ కౌగలింతలు సర్దాలు, పాల అలుకలు షికార్లు...

పక్కున నవ్వుకున్నాడు సుబ్బారావు. బల్లమీద అద్దంలో మూడూ బై అయిదవంతు అతని ప్రతిబింబంకూడా పక్కున నవ్వింది.

సెకండరీగ్రేడు స్కూలుటీచరు సుబ్బారావు మిల్ ఓనర్ కోటేశ్వరరావుగారి అల్లుడు.

మూడూ బై అయిదవవంతు అద్దంలోకి అరమోడ్పు కన్నులతో చూశాడు సుబ్బారావు

భవిష్యత్తునిగురించిన ధీమా ప్రాణవాయువులా వెళ్ళి అతని ఛాతీని రెండంగుళాలు పెద్దదిచేసింది.

అతని యౌవనం అందమైన స్వప్నాల్ని దండగాఅల్లి అతని మెడలో వేసింది.

స్వప్నాలు నిజాలుకాబోయే క్షణంకోసం అతను జీవితపు మెయిన్ రోడ్డుమీద నిలబడి చూస్తున్నాడు.

అలా చూస్తూ నిలబడివుండగా పోస్టుమన్ ఉత్తరం తీసుకువచ్చి ఇచ్చాడు. ఆతృతతో విప్పి చదివాడు.

'రేపు మధ్యాహ్నం బండికి వస్తున్నాము, సాయంత్రం కలుసుకో.—సుమిత్ర.'

అతను చేసిన అప్పుడు ఆనందరవానికి—కంగారుగా వెనకాల తల్లీ చెల్లెలూ వచ్చి నిలుచున్నారు.

"అమ్మా—సుమిత్ర రేపు వస్తోందమ్మా."

'సాయంత్రం నన్ను కలుసుకోమందమ్మా'

"అడిగి తేల్చేసుకుంటా నమ్మా."—గబగబా అనేశాడు సుబ్బారావు.

"ముహూర్తం త్వరగా పెట్టించెయ్యి. ఏకంగా సెలవు పొడిగించవచ్చును. ఆ తర్వాతనుంచీ స్కూలుకి మానకుండా వెళ్లొచ్చును" అంది తల్లి.

అమాయకురాలైన తల్లికేసి ఎంతో సానుభూతితో చూశాడు. "ఇంకా నాకు ఆ వెధవ స్కూలు మేమిటియేనా అమ్మా"

"అదేమిటా, నెలకి కరవులాగా ఎనభై రూపాయలు వస్తూంటే కాదంటామా... నీకుమాత్రం యేదో పనిలేకపోతే యేం తోస్తుంది" అంది తల్లి.

"ఎనభై రూపాయలంటే నీకూ, నాకూ, పక్కింటి బ్యాంకి గుమాస్తాగారికీ, అవతల ఇంటి టైపిస్టు స్వరాజ్యమ్మగారికి గొప్పగాని—సుమిత్ర కేమిటమ్మా. కోటీశ్వరరావుగారింట్లో నౌకర్లకి మూడు వందలకూపాయల జీతాలమ్మా. సుమిత్ర పాదరు నెలకి అయిదువందలయితే యింత తక్కువ ఖర్చు పెట్టుకుంటున్నావేం ఒంట్లో బాగు లేదా అని కూకలేస్తాడమ్మా వాళ్ల ఫాదరూ!" అన్నాడు సుబ్బారావు.

'నిజంగా' అంది ముక్కుమీద వేలు పెట్టుకుని తల్లి.

సుబ్బారావుకి తిరిగి ప్రకృతి పరిసరాలూ అన్నీ రమణీయంగా కనుపించాయి. రాత్రి అంతా ఒక్కడూ బుల్ బుల్ మీద హాయిగా విసంకోచమూ లేకుండా ఎన్నో పాటలు పాడుకున్నాడు. తర్వాతరోజున చాలా ఆలస్యంగా పక్క మీదనుంచి లేచాడు. సూర్యకాంతి తెల్లగావెచ్చగా రోడ్డుమీదా, రోడ్డు అవతలి తురాయి చెట్లమీదా, ఆఖరుతురాయి చెట్టు కొమ్మచివర వ్రాలినపాలపిట్ట రెక్కల మీదా పడుతోంది. బెదరూ బెంగాలేనిఏదో కొత్తలోకంలోకి వచ్చాననుకున్నాడు సుబ్బారావు.

అందంగా రెండుగంటలు ముస్తాబై సాయంత్రం వేళ బయలుదేరిన సుబ్బారావు హృదయం కొంచెం సంకోచంతో రెపరెపలాడినా, ఎక్కువగా ధీమాతో నే కొట్టుకుంటోంది. పేరూ ప్రతిష్టా, హోదా. సావకాశమూ లేని అతని జీవితం ఈ రోజున ప్రేమతో పునీతమై ఉన్నతమై నిలబడింది. ప్రేమించి—ప్రేమకోసం బికార్లైనవాళ్ల చరిత్రని తాను చదివాడు. కాని ప్రేమతో పాటు సిరిసంపదాకూడా పొందబోయే తన

(54-వ పేజీ చూడండి)


# తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయగలిగేశక్తి కలిగిన యీ వ్యాధి. తనబంధంలో చిక్కినవారిని అరోజుకారోజు మృత్యువుకు ఆసన్నులను చేయును. ప్రధమదశలో శారీరక మానసికశ్రమలకు యిబ్బందికలిగించకుండుట, నరములలో నొప్పి, మూపు మాంద్యము, కాడల్లో నమ్మరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో నరముల్లు గూశంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధుల నెన్నో సంభవింపవచ్చును.

"వీనస్‌ధారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండివివారణపొంది మృత్యు కరాళమునుండి రక్షింపబడిరి. "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, లోహపదార్థముల, ద్రావకముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు నగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ధారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తినకొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

దర: 50 మాత్రల సీసా రూ. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

VenusResearch Laboratory (A. P. W)

P. O Box No. 587, Calcutta.



# డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, (ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

Indian Homoeo-opathic College.
(AWM) Jullundur City.

# ★ సుందరీ - సుబ్బారావు... ★

(23 వ పేజీ తరువాయి)

యీ అదృష్టం ఎక్కడ రాసిపెట్టివుంది? భగ వల్లీల అంటే ఇదికదా. మనస్సులోనే భగవంతుడికి వినమ్రుడై ప్రణామమాచరించాడు

'హలో—సుబ్బారావు' సరదాగా నవ్వుతూ చెయ్యిఊపింది సుమిత్ర. యీ రెండుమూడు వారాలకే కొత్తగా మరింత అందంగా కనపడింది తిలంటుకొన్న ఆమె శిరోజాలను కులుకుగా కూర్చి కట్టిన గులాబి రంగు రిబ్బను ఆ బీరంగు మెడమీద పడి ముద్దులిస్తోంది.

'సుమిత్రా' అన్నాడు సుబ్బారావు.

గబగబా ముందుకువచ్చి సుమిత్ర ఎంతో ఆప్యాయంగా కరచాలనం చేసింది.

'అరె! బుల్ బుల్ కూడా తీసుకు వచ్చావే—' నవ్వింది.

'నీకు పాడి వినిపించాలిగా.'

'అవును—అప్పుడే మరి సాధన చేశావా.'

'నాకిదివరకు వాయించడం వచ్చును.'

హాల్లో సోఫాలో కూర్చున్నారు.

'ఏమిటి మన ఊరు విశేషాలు.' అంది సుమిత్ర.

'ఏముంది. కాలేజి తెరవలేదు. స్కూలుకి కూడా సెలవు పెట్టానుగా.'

'బెంగుళూరులో నేనూ మా బావా కారులో ఊ...తిరగడమే. నేను స్తమానూ నీ కబుర్లు చెపుతూంటే 'ఎవరాయన' అనే వాడు. నా బెస్ట్ ఫ్రెండు అనేదాన్ని.'

'మీ బావని కూడా తీసుకురాక పోయావా.' అన్నాడు స్పోర్టింగ్ గా సుబ్బారావు.

అదేమిటో సుమిత్ర చటుక్కున సిగ్గు పడింది. ఒక్క సెకనులో నవ్వుతూ అంది. 'మా బావా, అత్తా అందరూ నాతో వచ్చారుగా. రా, నిన్ను పరిచయం చేస్తాను.' అంటూ సుమిత్ర, మొదట సుబ్బారావుకి పరిచయం కలిగించిన పడక గదిలోకి తీసుకువెళ్ళింది. ఇదివరకు సుమిత్ర పడుకున్న మంచంమీద వెల్వెట్ దిండ్లు ఆనుకుని ఒక యిరవై ఎనిమిది సంవత్సరాల యువకుడు సిగరెట్ పొగ తాపీగా వదులుతూ పడుకున్నాడు.

చామన ఛాయగా, బలంగా ఉన్నాడు. కళ్ళు చిన్నవి. జుట్టు పల్చగా నొసలదగ్గర. కళ్ళకి జోడు. మాంచి ఠీవిగా మాత్రం ఉన్నాడు.

'బావా. ఇతనే నేను చెప్పిన సుబ్బారావు!

కరచాలనం, కుశల ప్రశ్నలూ అయాక తీరిగ్గా కూర్చున్నారు.

సుబ్బారావు నిటూర్చాడు—హమ్మయ్య అని.


ఎందుకు?

అతను అంత అందగాడు కానందుకు. ఇంక ఫీల్డుమీద శత్రువులు లేరు తనకి! లోపల ఎక్కడో భయంభయంగా దాక్కున్న ఆ సంకోచం కాస్తా తొలగిపోయింది.

అతనేవో ఏవో కబుర్లు అమెరికాని గురించి, ఫ్రాన్సుని గురించి చెప్పాడు.

'చాలా మంచివాడు. నిగర్వి' అనుకున్నాడు సుబ్బారావు.

'మీరు బుల్ బుల్ మీద వాయిస్తానని మాటిచ్చారుటగా సుమిత్రకి. మరి వాయించండి.


"ఎల్లప్పుడూ సకాలపు తాజాగా నుండునది" మిడ్‌లాండ్

Midland

మిడ్‌లాండ్ కోరిన ఇరువది-ఏడు రకముల పండ్లు, కాయగూరలు, జామ్‌లు, స్క్వాష్‌లు, జెల్లీస్ సమకూర్చుచున్నది. డబ్బీలలో వచ్చే ఆహారములు ఇంత కంటె మంచివిలేవు.

దేశమంతట్లో చాలా గొప్ప కేటరర్స్, వారు అత్యుత్తమమైనవి సేకరించ గలరు!

అది మిడ్‌లాండ్ దేనా అని చూచుకోండి

తయారు చేయువారు: ది మిడ్‌లాండ్ ఫ్రూట్ అండ్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ (ఇండియా) మధుర

హోల్ డిస్ట్రిబ్యూటర్లు: కార్న్ ప్రోడక్ట్స్ కొ. (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి

ఆంధ్ర దేశమునకు ఏజెంట్లు: ప్యారీ అండ్ కొ. లిమిటెడ్.

ఆ ఆనందంలో నేనూ కొంత పాలు పంచుకుంటాను.'

'ఇప్పుడెందుకులెండి.' సిగ్గుపడ్డాడు సుబ్బారావు.

'ఊహు పాడాలి సుబ్బారావు' అడిగింది సుమిత్ర ఆప్యాయంగా. ఆగొంతు, ఆ చూపు, ఆతియ్యదనం—వాటికోసమే బతికేను అనుకున్నాడు సుబ్బారావు. బుల్‌బుల్ మీటుతూ పాడాడు.

చిరుచీకటి గదినిండా వ్యాపిస్తూండడం ఎవరూ గమనించలేదు. అతని పాటలోని భావమూ, మధురిమా ఆమని మాపులో శ్రోతలిద్దర్నీ అవ్యక్తానుభూతులతో నింపివేశాయి.

కాస్సేపటికి రాఘవరావు-సుమిత్ర బావ నవ్వుతూ అన్నాడు.

'లైటు వేయడంకూడా మరిచిపోయావు సుమిత్రా.'

'అరె! సుబ్బారావు పాడితే నే నేదోలా అయిపోతాను.' అంటూ సుమిత్ర లేచి లైట్లు ఆన్ చేసింది.

'మీ స్నేహాన్ని ఎప్పుడూ కోరుతాను. మీ పరిచయం కలగడం నా అదృష్టం' అన్నాడు రాఘవరావు సుబ్బారావుతో.

'ఎంత మాట'

'ఇంకా యీ పూళ్ళో పెళ్ళిళ్ళ వరకూ ఉండాలి కదా. మీరు రోజూ వస్తూ పోతూండాలి. ఏమంటావు సుమిత్రా' అంటూ సుమిత్రవైపు చూశాడు రాఘవరావు.

'అవును తప్పకుండా' అంది సుమిత్ర.

రాఘవరావు మంచందిగి సుబ్బారావుతో కరచాలనంచేసి, 'మామగారితో మాట్లాడవల్సిన పని ఉంది. ఎక్స్యూజ్ మీ. సుమిత్రా నీచేత్తో నువ్వే సుబ్బారావు గారికి శుభలేఖ ఇయ్యి. ఇంకా కొన్ని శుభలేఖలు ఆయనచేత టీచర్లకి వాళ్ళకి పంపిస్తానన్నావుగా' అంటూ అద్దం ముందు నిల్చుని తల దువ్వుకుంటున్నాడు.

సుమిత్ర కొంచెం సిగ్గుతో కొంచెం నవ్వుతూ 'అవును తీసుకువస్తా.' అంటూ లోపలికివెళ్ళి ఒనిముషంలో ఒకకట్టని తీసుకువచ్చి సుబ్బారావు చేతిలో పెట్టింది.

శుభలేఖని చూసిన సుబ్బారావుకి కళ్ళు చీకట్లు కమ్మాయి. ఎవరో నెత్తిమీదనుంచి ఒక పెద్దమేకుని గుండెలదాకా కొట్టినట్టయింది. అతని కడుపుని చీల్చి పేగుల్ని యువతిలకిలాగి తెంపేస్తోన్నట్టు అనిపించింది. చావుకన్న భయంకరమైన అనుభవం అతనికి హఠాత్తుగా కలిగింది. పిడుగుపడినవాడిలాగా నిశ్చేష్టుడై నోటమాటలేక అలా ఉండిపోయాడు.

'అదేం సుబ్బారావ్, ఈమాత్రం సహాయం చెయ్యలేవా. చూడు నీ మేరేజ్ కి నేను ఎంత ఏక్టివ్ గా ఉంటానో' అంది నవ్వుతూ సుమిత్ర.

'వస్తానండీ గుడ్ నైట్' అంటూ తల దువ్వుకోవడం పూర్తి అయిన రాఘవరావు గదిలోంచి వెళ్ళిపోయాడు.

'అరె! అలా తెల్లబోయి నుంచుంటావేం! ఇంకా కంగ్రాచ్యులేషన్సు చెప్తావను కుంటున్నాను.' అంది ఆశ్చర్యంతో సుమిత్ర.

నీటిలోని ప్రతిబింబం లాగా సుమిత్ర రూపం కళ్ళఎదుట చెదిరిపోతోంది. చుట్టూ ఉన్న గోడలు కరిగి కూలిపోతున్నాయి. చర్మరంధ్రాలలోంచి రక్తం బయటికి చిమ్ముతోంది. కాస్సేపటికి కుర్చీలో కూలబడి 'ఎంతపని చేశావ్ సుమిత్రా' అన్నాడు బొంగురుగా ఏడుపుగా.

'ఏం—ముందుగా నీకు చెప్పలేదనా కోపం సుబ్బారావూ? నన్ను క్షమించు' జాలిగా తీయగా అడిగింది సుమిత్ర.

'కాదు. నిన్ను నేను ప్రేమించాను. నన్ను పెళ్ళి చేసుకుంటావనుకున్నాను'— అన్నాడు సుబ్బారావు. ఎలా అన్నాడో తనకే తెలియదు.

'నిన్నా!' ఈసారి సుమిత్ర ఆశ్చర్యంతో స్తంభించిపోయింది. ఆమె కొక్కసారి పరిస్థితి అంతా అవగాహన అయింది. కంగారుపడింది. కాని ఆడవాళ్ళకుండే ఒకగొప్ప సౌలభ్యంతో మామూలు మనిషై, సాదాగా నవ్వుతూ యిలా అంది. 'సెకండరీగ్రేడు మేష్టరువి సుబ్బారావ్. నీకిచ్చి నాన్న ఎలా పెళ్ళి చేస్తాడనుకున్నావ్.'

'నిన్ను నేనెలా పెళ్ళిచేసుకుంటాను'— అని అంటే ఆమె స్త్రీలకి ప్రతినిధి కాకపోను. అక్కడే ఆమె చాతుర్యం ఉంది. ప్రయత్నపూర్వకంగా అలాగ ఆమె అనలేదు. అలాగ తండ్రిని అడ్డంపెట్టి మాటాడాలనే ఔచిత్యం ఆమెకి సహజంగానే అలవడింది.

'సుబ్బారావ్.'

.............

'నువ్వంటే నాకు ఎంత స్నేహభావం! ఈ స్నేహమూ ఈ అనురాగమూ ఏమీ కాదా! కోపమా సుబ్బారావ్. నా మేలుని,

రాము : ఏరా సోమూ, నీ కెందాక మీ అమ్మగా రేదో పెట్టినట్టున్నారు?

సోము : పేట్టారు.

రాము : ఏం పెట్టారు నాక్కూడా పెడ్తావా?

సోము: ఆ దానికేం. నాకు పెట్టింది చీవాట్లు. కావాలా!!

—బొడ్డుపల్లి కృష్ణావధాని, కొవ్వూరు.

అభివృద్ధిని కోరేవాడివి కదా. ఏది ఒట్టు వెయ్యి మనమైత్రికి ఏ అంతరాయమూ కలగదనీ.'—

కళ్ళలోకి చూస్తూ అనునయంగా అడిగింది సుమిత్ర.

ఒటు వేశాడు సుబ్బారావు, తనకి తెలీకుండానే.

'ఈ శుభలేఖలు మనవాళ్ళకి యిచ్చివేస్తావుకదూ. రేపు సాయంత్రం స్కూలు వదలగానే వచ్చెయ్యాలి సుమీ. నేనూ బావా నీకోసం కనిపెట్టుకుంటాం. అదుగో నాన్న పిలుస్తున్నాడు. వస్తా-ఏం, వెళ్ళనా సుబ్బారావ్.'

తల ఊపాడు సుబ్బారావ్.

'అమాయకుడివి సుబ్బారావ్' అని అతని భుజంమీద చెయ్యివేసి వెళ్ళిపోయింది సుమిత్ర.

ఒక చేత్తో శుభలేఖల కట్టతో, ఒక చేత్తో గుండెల్ని పట్టుకుని మతిలేనివాడిలాగా గదిలోంచి హాలులోకీ, హాలులోంచి వీధిలోకీ వచ్చాడు సుబ్బారావు. గోపీ 'మాష్టారూ' అని వేసిన కేక అతనికి వినపడలేదు. అప్పుడే బాగా చీకటిపడింది. నల్లని తారురోడ్డు మీద విద్యుద్దీపాలకాంతిలో మగతగా నడుస్తున్నాడు సుబ్బారావు. ఎక్కడికి వెళ్తున్నాడో అతనికి తెలియదు, ఏవో మలుపులు తిరుగుతున్నాడు. ఎక్కడికో వెడుతున్నాడు. కొంతసేపటికి ఊరిచివరకి వచ్చాడు. అక్కడనుంచి తానూ సుమిత్రా షికారుకు వచ్చే నదివొడ్డుకి వచ్చాడు. అక్కడ అంతా చీకటి. ఏవో కీచురాళ్ళ కూతలు. ఎవరో పరుగెత్తుతూన్నట్టు అస్పష్టమైన ధ్వనులు. ఆకులు - రాలినఆకుల లోంచి తొండలు కదలిన చప్పుళ్ళు. నీరసంగా శూన్యంగా ఉన్న చీకటి. అలాగే వెర్రివాడిలా నుంచునిపోయాడు. అతని క్షుభితమనస్సుతో ఏ సంబంధమూ లేకుండా నది చిన్న చిన్న అలలతో ప్రశాంతంగా ప్రవహిస్తోంది. తాటితోపులో చీకటి మరింత చిక్కపడుతోంది.

సుబ్బారావు ఒక్కసారిగా చేతిలోంచి శుభలేఖల్ని జారవిడిచి బావురుమన్నాడు. అతను మొహం రెండు చేతులతో మూసుకుని ఏడ్చాడు. నేలమీద కూలబడిఏడ్చాడు. అతనికి ఏడుపు ఆగలేదు. వెక్కి వెక్కి ఏడ్చాడు.

ఆ ఏడుపు అక్కడి చప్పుళ్ళతో కలిసి మళ్ళీ విడిగా విడిగా వినబడుతోంది.

ఎదురుగా నదిలో నక్షత్రాలు మినుకు మినుకుమంటూ ప్రతిబింబిస్తున్నాయి. అతని వెనుకాలనే తాటిచెట్లు విధినియోగించిన రక్షకభటులలాగ నిశ్శబ్దంగా కఠినంగా నిలబడి ఉన్నాయి.

జాలిగా తల్లిలాగా సుబ్బారావుని చీకటి చుట్టుకుంది. (అయిపోయింది)★